క్లుప్తంగా

అభివృద్ధి పనుల పరిశీలన



జి.అగ్రహారంలో పనులను పరిశీలిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి: మండల కేంద్రంలోని జి.అగ్రహారంలో రూ.20 లక్షల 'గడప గడపకు మన ప్రభుత్వం' నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, కాలువల పనులను ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్ గురువారం పరిశీలించారు. పనుల్లో నాణ్యతా, ప్రమాణాలు పాటించాలని పనుల నిర్వాహకులకు సూచించారు. ప్రతీ సచివాలయం పరిధిలో మౌలిక వసతుల కల్పన కోసమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.20 లక్షల నిధులు మంజూరు చేశారని చెప్పారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీలోని అయిదు సచివాలయాల పరిధిలో కోటి రూపాయలతో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లా టెలికాం బోర్డు సభ్యుడు ఇప్పిలి తిరుమల, నాయకులు కొసిరెడ్డి రమణ, గిరడ రాందాసు, ముల్లు పైడిరాజు, రౌతు పైడిరాజు, మండల ఆది, కరణపు ఆది, బూరాడ మహేష్, రాము ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు 'ఆదర్శ' విద్యార్థిని



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రామకృష్ణారావు

గంట్యాడ: మండలంలోని మదనాపురం ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.గాయిత్రి హేమర్త్రో అండర్-19 విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించడంతో ఆమెను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అలాగే, ఇంటర్ సెకెండియర్ చదువుతున్న కె.వెంకటేష్ లాంగ్‌జంప్‌లో అండర్-19 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపించారు. వీరిద్దరిని ప్రధానాచార్యులు ఆర్.రామకృష్ణారావు, పీడీ రాధ అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట: మండలంలోని వెంకటరమణపేటలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం ప్రారంభించా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర చెల్లిస్తూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, సర్పంచ్ మంచిన శివకోటి, ఎంపీటీసీ రామచంద్ర రావు, నాయకులు పి.ధర్మారావు, ఆవాల కృష్ణ, సత్యనారాయణ, జి.పైడితల్లి, ఉల్లి శంకర్, నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల జాబితా రూపొందించాలి



గొట్లాంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఓటర్ల జాబితా పరిశీలన ప్రత్యేక కమిషనర్ శ్యామలరావు

బొండపల్లి: ప్రతీ గ్రామానికి సంబంధించి ఓటర్ల జాబితాను తప్పులు, లోపాలు లేకుండా పక్కాగా రూపొందించాలని బీఎల్ఓలకు ఎన్నికలు, ఓటర్ల జాబితాల పరిశీలన ప్రత్యేక కమిషనర్ జె.శ్యామలరావు సూచించారు. గొట్లాం గ్రామంలోని 147, 148, 149 పోలింగ్ కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. బీఎల్ఓలతో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఓటు హక్కుకు నమోదు చేసుకున్న వారి వివరాలతో పాటు చనిపోయిన వారి, రెండు చోట్ల ఓటు హక్కు ఉన్న వారి వివరాలను పరిశీలించాలని చెప్పారు. ఆయన వెంట తహసీల్దార్ డి.జి.ఎం.ఎస్.ప్రసాదరావు, ఆర్ఐ కరుణకు మార్, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు మీసాల తులసీరాం తదితరులు ఉన్నారు.

మండలస్థాయి చెకుముకి పోటీలు

వేపాడ: స్థానిక ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 8,910వ తరగతుల విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి పోటీలను గురువారం నిర్వహించారు. పోటీల్లో ఆదర్శపాఠశాల విద్యార్థిని జి.మేఘన, వై.శశిప్రభ, డి.ఉషశ్రీ ప్రథమస్థానంలో నిలిచారు. హెచ్ఎం ఎస్.ఎస్.వల్లీ విజేతలకు సర్టిఫికేట్లు అందజేశారు.

ఘనంగా జననేత పుట్టినరోజు వేడుకలు



చీపురుపల్లి రూరల్: జి.ములగాంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



లక్కవరపుకోట: రంగరాయపురంలో మహిళలు, సచివాలయ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ సర్పంచ్ సాయిలక్ష్మి



చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి మండలం కాపుశంభాంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, తదితరులు



కొత్తవలస: కొత్తవలసలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు కేక్ తినిపిస్తున్న నాయకులు



మెరకముడిదాం: గర్భాం మోడల్‌స్కూల్‌లో కేక్ కట్‌చేస్తున్న విద్యార్థులు, నాయకులు



చీపురుపల్లి: పేరిపి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేయిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



బొండపల్లి: దేవుపల్లిలో కేకు కట్ చేస్తున్న ఎంపీపీ చలం నాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



జామి: జామిలో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీటీసీ సరయు,ఎంపీపీ అరుణ, రవికుమార్ తదితరులు



గుర్ల: గుర్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు



దత్తిరాజేరు: దత్తిరాజేరులో జెడ్పీటీసీ రాజేశ్వరికి కేక్ తినిపిస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పల నాయుడు



గజపతినగరం: గజపతినగరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, జెడ్పీటీసీ తవుడు



గంట్యాడ: రామవరంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ హైమావతి



వేపాడ: వేపాడలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు

జననేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో, పార్టీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు కేక్‌లు కట్ చేశారు. పలు చోట్ల ఆలయా ల్లో ప్రత్యేక పూజలు చేయించడంతో పాటు ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ, ఆశ్రమాల్లో అన్నదానం చేశారు. చీపురుపల్లి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, చీపురుపల్లి మండలంలోని పేరిపి ఉన్నత పాఠశాలలో జి.ములగాం గ్రామంలో, గరివిడి మండలం కాపుశంభా గ్రామంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కొత్తవలసలో ని తన క్యాంపు కార్యాలయంలో.ఎస్.కోటలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎస్.కోట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు,మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్ సమక్షంలో కేక్ కట్ చేయడంతో పాటు పలుసేవాకార్యక్రమాలు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్

ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చాం

- పాఠశాల భవనాల ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



పాఠశాల భవనాలను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి హయాంలోనే చరిత్రలో ఎన్నడూ లేనంతగా ప్రభుత్వ విద్య బలోపేతమయ్యిందని, నాడు-నేడు ద్వారా సర్కారు బడుల రూపురేఖలు మారాయని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పేరిపి గ్రామంలో రూ.1.40 కోట్లతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులను గురువారం ఆయన ప్రారంభించారు. సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా అదే పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెం ట్‌తో కూడిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సీఎ జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. కనీస సౌకర్యాలు లేకుండా విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిన ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను నాడు-నేడు పథకం ద్వారా మార్చారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన సదుపాయాలతో బాటు డిజిటల్ విద్యాబోధన అందుబాటులోకి తీసుకొచ్చారని అన్నారు. ధనికుల పిల్లలతో సమానంగా పేద విద్యార్థులు కూడా చదువుకోవాలని, భవిష్యత్‌లో వారు ఉన్నత ఉద్యోగాలు సాధించాలనే మంచి ఆలోచనతో సీఎం జగన్ ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని చెప్పారు. డీఈఓ లింగేశ్వర రెడ్డి, ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సర్పంచ్ కోరాడ పృధ్వీరాజ్, నాయకులు పతివాడ రాజారావు పాల్గొన్నారు.

నేడు మెగాజాబ్ మేళా

గజపతినగరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగాజాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రావాడ సత్య నారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. హెటిరో, మెడీప్లస్, డెక్కన్, అపోలో, కోజెంట్ తదితర 9 రకాల కంపెనీ లతో పాటు ఐసీఐసీఐ బ్యాంకులో ఉద్యోగాల కోసం ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేస్తారని పేర్కొన్నారు. పదోతరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, బీఎస్సీ కెమిస్ట్రీ, ఎంఎస్సీ కెమిస్ట్రీతో పాటు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి, 18 నుంచి 40 ఏళ్ల మధ్య ఉన్న స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపిక



పి.లీలాచైతన్య

లక్కవరపుకోట: రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలకు మండలంలోని జమ్మాదేవిపేట జ్యోతిరావుపూలే బాలికల ఆశ్రమ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని పైలా లీలాచైతన్య ఎంపికయ్యిందని ప్రిన్సిపాల్ యు.విజయ్‌కుమార్ పాత్రో గురువారం తెలిపారు. విజయనగరం జిల్లా కేంద్రంలో ఈనెల 20వ తేదీన 'వినియోగ దారుల హక్కులు,విధులు' అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విద్యార్థిని లీలా చైతన్య ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిందని చెప్పారు.ఈనెల 23వ తేదీన విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గజపతినగరం: మండల కేంద్రంలోని పలుప్రాంతాలకు శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు బొబ్బిలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ అధికారి అనంతరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో విద్యుత్ లైన్ల మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో కుమ్మరివీధి, జయంతి కాలనీ, ఠానా వీధి, బూర్లి వీధి, సంత తోట, ఎస్సీ కాలనీ, బీసీ కాలని,దిగువ వీధి, మేదర వీధికి విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కళ్లద్దాలు, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



వృద్ధులకు కళ్లద్దాలు అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు

గుర్ల: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని భూపాలపురంలో ఎంపిక చేసిన 26 మంది వృద్ధులకు కళ్లద్దాలను, అలాగే గ్రామస్తులకు ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులను జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు గురువారం పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రతీ ఇంటికి ఉచిత వైద్యం అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

ఎవరెన్ని కుట్రలు చేసినా మళ్లీ జగనే సీఎం

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



చీపురుపల్లి మండలం జి.ములగాంలో సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



గరివిడి మండలం కాపుశంబాంలో రైతుభరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్

చీపురుపల్లిరూరల్(గరివిడి): టీడీపీ, ఎల్లోమీడియా కలిసి ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం ఖాయమని, ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం ఏ ఒక్కరూ ఆయన విజయాన్ని ఆపలేరని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి మండలంలోని కాపుశంబాం గ్రామంలో రూ.21లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం భవనాన్ని, జి.ములగాంలో రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 21 లక్ష లతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం నూతన భవనాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభ ల్లో మాట్లాడుతూ నాలుగున్న రేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాల రూపం లో కాపుశంబాం గ్రామ ప్రజల ఖాతాల్లో రూ.11కోట్లు, జి.ములగాం గ్రామ ప్రజల ఖాలాల్లో రూ.20కోట్ల పైబడి జమచేశామన్నారు. పేద ప్రజల సంక్షేమం, విద్య,వైద్యం కోసం సీఎం జగన్ అనేక పథకాలు అమలు చేస్తున్నార న్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సల వ్యయపరిమితి ని రూ. 5లక్షల నుంచి రూ.25 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. వచ్చే జనవరి నుంచి సామాజిక పింఛన్ రూ. 3వేలు అందించనున్నామని పేర్కొన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రజలకు ప్రభుత్వసేవలు గ్రామాల్లోనే పారదర్శకంగా అందుతున్నాయని అన్నారు.

చంద్రబాబుది ఓర్వలేని తనం

ఓ వైపు పేదల సంక్షేమం, మరో వైపు రాష్ట్ర అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని జెడ్పీ చైర్మన్ అన్నారు.పేదలకు మంచి జరుగుతుంటే టీడీపీ అధినేత చంద్ర బాబు, ఎల్లో మీడియా ఓర్వలేక దుష్ప్రచారాలు చేస్తూ, కుట్రలుపన్నుతున్నారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డిది పేదల ప్రభుత్వమైతే, చంద్రబాబుది పెత్తందారుల ప్రభుత్వమని అన్నారు. జి.ములగాంలో చీపురుపల్లి ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీ టీసీ వలిరెడ్డి శిరీష, వైస్ ఎంపీపీ కరిమజ్జి వెంకటరమణమ్మ, నాయకులు ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు, కరిమజ్జి శ్రీనివాసరావు, పతివాడ రాజారావు, మీసాల వెంకట రమణ, కాపుశంబాంలో జరిగిన కార్య క్రమంలో గరివిడి ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, సర్పంచ్ లెంక సుశీల, పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, గరివిడి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీలు వెంకటఅప్పలరాజు, శ్రీరాములనాయుడు, జేసీఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్, కోనూరు పీఏసీఎస్ అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించండి



బొండపల్లి: మేట్లకు సూచనలు చేస్తున్న ఎంపీపీ చలం నాయుడు

బొండపల్లి: ఉపాధి హామీ పథకంలో భాగంగా రానున్న ఆర్థిక సంవత్సరంలో చేపట్టేందుకు రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించాలని ఎంపీపీ చల్లా చలం నాయుడు ఆపథకం మేట్లకు సూచించారు. మండలంలోని ఏడు గ్రామ పంచాయతీల పరిధిలో మేట్లకు ఉపాధి పనుల గుర్తింపుపై స్థానిక ఉపాధి హామీ కార్యా లయంలో గురువారం శిక్షణ నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ రైతులు సాగు చేస్తున్న పండ్లతోటల్లో గట్లు వేయడం, సాగునీటి కాలువల్లో పూడిక తీతలు, గ్రామాలతో పాటు, పొలాలకు వెళ్లే రోడ్లకు ఇరువైపులా డొంకలు, తుప్పల తొలగింపు పనులను, కొత్తగా ఉద్యానవన పంటలు సాగు చేయాల నుకునే రైతులను గుర్తించాలని చెప్పారు.జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఏపీఓ బి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

జామి: ఉపాధి హామీ మేట్లు బాధ్యతాయుతంగా పని చేయాలని జెడ్పీటీసీ గొర్లె సరయు, ఎంపీపీ సబ్బవరపు అరుణ అన్నారు. స్థానిక ఉపాధి హామీ కార్యాల యంలో మండలంలోని మేట్లకు పనుల గుర్తింపుపై గురువారం శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనులు, వాటికి సంబం ధించిన నిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగిఉండాలన్నారు. ఒక్క చెరువు పనులే కాకుండా పండ్ల తోటల సాగు, పశుగ్రాసం పెంపకం, ట్రెంచ్ కటింగ్ తదితర పనులను చేయించాలని చెప్పారు. ఏపీఓ శేఖర్, ఎంపీడీఓ సతీష్, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, చింతాడ,కుమరాం సర్పంచ్‌లు ఆదిలక్ష్మి, సుబ్రహ్మణ్యం, ఏఎంసీ డైరెక్టర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని దువ్వాం పంచాయతీకి చెందిన మహిళ జమ్ము లక్ష్మి పేగు క్యాన్సర్‌తో బాధపడు తోంది. ఈ విషయాన్ని స్థానిక నాయకుడు రవి, ఆ గ్రామ పెద్దలు పలువురు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లారు. బాధితురాలికి వైద్య ఖర్చుల నిమిత్తం జిల్లా పరిషత్ నిధుల నుంచి జెడ్పీ చైర్మన్ రూ.25వేల ఆర్థిక సహాయాన్ని గరివిడి మండలం కాపుశంభాంలో బాధితురాలి కుటుంబసభ్యులకు అందజేశారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలల 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌ను ప్రీలోడ్ చేసిన ట్యాబ్‌లను ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ పేద పిల్లల విద్యాభివృద్ధి కోసం వేల రూపాయల విలువ చేసే ట్యాబ్‌లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. విద్యారంగం అభివృద్ధికి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. మన బడి నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో సదుపాయాలను ప్రభుత్వం మెరుగుపరిచిందని, విద్యార్థులకు బ్యాగులు, నోట్,పాఠ్య పుస్తకాలు, బూట్లు,యూనిఫాం దుస్తులు అందించడంతో పాటు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా రోజుకో మెనూతో నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లి: పేరిపి హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



శృంగవరపుకోట: ఎస్.కోట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



దత్తిరాజేరు: దత్తిరాజేరు కేజీబీవీలో విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు



బొండపల్లి: దేవుపల్లి హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



మెరకముడిదాం: గర్భాం మోడల్‌స్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌లే పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



లక్కవరపుకోట: చందులూరు హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న నాయకులు కిశోర్‌కుమార్, తదితరులు



మెంటాడ(గజపతినగరం రూరల్): గంగచోళ్ల పెంటలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న జెడ్పీటీసీ తవుడు, ఎంపీపీ జ్ఞానదీపిక



కొత్తవలస: కొత్తవలస హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న జెడ్పీటీసీ శ్రీదేవి,ఎంపీపీ గోపమ్మ



వేపాడ: వేపాడ హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

విధుల బహిష్కరణ



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

శృంగవరపుకోట: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని ఎస్.కోట బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం కోర్టు ప్రాంగణంలో విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లు సత్యాజీ, డబ్ల్యూ.ఎన్.శర్మ మాట్లాడుతూ నూతన భూహక్కు చట్టాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సహజ న్యాయచట్టాలకు విరుద్ధంగా ఉన్న ఈచట్టంతో స్థానిక కోర్టులకు విచారణ పరిధి లేకుండా చేశారన్నారు. కేవలం టైటలింగ్ అధికారులకే అధికారం ఇవ్వటం వల్ల వీరిపై రాజకీయ జోక్యం పెరిగే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించి ఎటువంటి వాజ్యాలు ఉంటే హైకోర్టులో అప్పీలు చేసుకునే అవకాశం లేక రైతులు, పేదలు ఇబ్బందులు పడతారన్నారు. న్యాయవాదులు జి.సూరిదేముడు, జి.ప్రకాశ్, బి.రామక్రిష్ణ, బి.త్రిమూర్తులు, జి.చిట్టిబాబు, బి.సత్యనారాయణ, ఆర్.సత్యనారాయణ, బి.వెంకటరావు, సీహెచ్.ఆర్.ఏ.నాయుడు బి.శివశేఖర్‌బాబు పాల్గొన్నారు.